# ఆరవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు

## జూలై 19-20, 2008 (శనివారం, ఆదివారం)

ఉదయం 8:00 నుండి, సాయంత్రం 6:00 వరకూ

## నేపధ్యం

తెలుగు భాషకూ, తెలుగు సాహిత్యానికి పెద్ద పీట వెయ్యడానికీ, ఉత్తర అమెరికాలో తెలుగు సృజనాత్మక రచయితలను ప్రోత్సహించడానికీ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 1994 లో ఒక లాభాపేక్షలేని సంస్థగా సంస్థాపించబడింది. అప్పటినుండి, ఇప్పటివరకూ, ఉగాది ఉత్తమ రచనల పోటీలు నిర్వహించడం, అమెరికా వారి రచనలను పుస్తకరూపంలో ప్రచురించి ఇండియాలో కూడా అమెరికా తెలుగు సాహిత్యాన్ని ప్రచారం చెయ్యడం, స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సాహితీ సదస్సులు నిర్వహించడం మొదలైన సాహిత్య కార్యక్రమాలు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా నిర్వహిస్తోంది. ఇటీవల హైదరాబాదులో కూడా ఈ సంస్థని స్థాపించి "నెలె నెలా తెలుగు వెన్నెల" పేరిట సాహిత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ, తెలుగు భాషకు, సాహిత్యానికి తమకున్న పరిధిలో సముచిత గౌరవాన్ని పాదిస్తోంది.

1998లో మొదలు పెట్టబడిన ఈ ద్వైవార్షిక అఖిల అమెరికా తెలుగు సాహితీ సదస్సుల సత్సాంప్రదాయాన్ని అనుసరిస్తూ, మీ అందరి ప్రోత్సాహంతో ఈ **ఆరవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు** **వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, కౌముది.నెట్** (అత్యుత్తమ తెలుగు సాహిత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందిస్తున్న అంతర్జాల పత్రిక) **''సిరికోనాంధ్ర''** (తెలుగు సంస్కృతికి ప్రతిబింబంగా అంతర్జాతీయ ప్రఖ్యాతిపొందుతున్న సంస్థ), మరియు తెలుగు భాషాభిమానం, సాహిత్యమే తమ ఊపిరిగా సేవ చేస్తున్న **స్వచ్ఛంద సాహితీవేత్తలు** మన మాతృదేశంలోనే తెలుగు భాష, సాహిత్యాలకు ఆదరణ తగ్గిపోతున్నదనే భావన, ఆందోళన బహుళవ్యాప్తిగా ఉన్న ఈ నాటి నేపధ్యంలో అద్వితీయమైన తరహాలో ఈ అమెరికా జాతీయ స్థాయి సదస్సు ను నిర్వహిస్తున్నారు.

## ఆహ్వానం

ఉత్తర అమెరికాలోనూ, తదితర ప్రాంతాల తెలుగు రచయితలు, తెలుగు భాషాభిమానులు, పండితులు, సాహిత్య విమర్శకులు, కంప్యూటర్ తెలుగు లిపి మొదలైన సాంకేతిక విషయాలలో నిష్ణాతులైనవారు, అమెరికాలో తెలుగు భాషను పెంపొందించదలుచుకున్న వారందరినీ ఈ **ఆరవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు** లో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాం.

## రచయితలకు, వక్తలకు విన్నపం

ప్రతిష్ఠాత్మకమైన ఈ ఆరవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు లో ప్రసంగించదల్చుకున్న వారు, స్వీయ కవితా విభాగంలో తమ రచనలను వినిపించదలుచుకున్న రచయితలు వంగూరి చిట్టెన్ రాజు (ఫోన్, 832 594 9054, E-mail: rvanguri@wt.net ) ని సంప్రదించమని కోరుతున్నాము.. తెలుగు భాష, సాహిత్యపరమైన ఏ అంశాలపైన అయినా ప్రసంగించవచ్చు. వక్తలు తమ ప్రసంగాంశం జూలై 10, 2008 లోపుగా తెలియ పరచాలి.

For registration, donation and participation, or any other issues, please contact
Chitten Raju Vanguri
Phone: 832 594 9054, E-mail: rvanguri@wt.net